జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన దినపత్రికలో మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్

4x5. Rs. 13,000/- p.m.

8x10. Rs. 24,000/- p.m.

12x10. Rs. 36,000/- p.m.

5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.

Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.

Contact : 8886022523, 9000621111, 9948725373



సంపుటి 7 సంచిక 289 | హైదరాబాద్, డిసెంబరు 29 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00




## నరేంద్ర మోదీ అనే మెడిసిన్‌కు

# 'ఎక్స్‌పైరీ డేట్' అయిపోయింది



హైదరాబాద్: రాబోయే రోజుల్లో మోదీ అనే మెడిసిన్ దేశంలో పని చేయదని పేర్కొన్నారు. ఈసారి ఎర్రకోటపై కాంగ్రెస్ మూడు రంగాల జెండా ఎగరడం ఖాయమని.. దీనిని మోదీ కూడా ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నాగపూర్‌లో నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇదివరకే చేపట్టిన భారత్ జోడో యాత్ర గురించి రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా రాహుల్ భారత్ జోడో యాత్ర చేశారని, 150 రోజుల వరకు సాగిన ఈ యాత్రలో ఆయన 4 వేలకు పైగా కిలోమీటర్లు నడిచారని అన్నారు. భారత్ జోడో యాత్ర స్ఫూర్తితోనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. కర్ణాటక తర్వాత జోడో యాత్ర తెలంగాణలో ప్రవేశించిందని, తెలంగాణలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఈ జోడో యాత్ర మహారాష్ట్రలో ప్రవేశించిందని, కాబట్టి, ఈసారి అక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యమని నమ్మకం వ్యక్తం చేశారు. ఇప్పుడు రాహుల్ గాంధీ

(మిగతా 2లో..)

# జన జాతర

## పండుగలా ప్రజాపాలన.. వెల్లువలా దరఖాస్తులు

పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ఆరు గ్యారెంటీలకే అప్లికేషన్లు

పింఛన్ లబ్ధిదారులూ.. కొత్తగా అర్జీలు వద్దు

గ్రామాలు, వార్డుల్లో ఉచితంగా దరఖాస్తు ఫారాలు

(మిగతా 2లో..)



## తొమ్మిదేళ్లలో ఒక్క దరఖాస్తుకు దిక్కులేదు..: భట్టి



హైదరాబాద్: గతంలో కాంగ్రెస్ పంచిన భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుందని, తొమ్మిదేళ్లలో ఒక రేషన్ కార్డుకు దరఖాస్తు తీసుకోలేదని బీఆర్ఎస్ సర్కార్ పై డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో 'ప్రజా పాలన' దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలెవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని.. ఇది ప్రజా ప్రభుత్వమని చెప్పారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించామని చెప్పారు. ప్రజల దగ్గరకు వెళ్లి ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి చేస్తున్న కార్యక్రమమే 'ప్రజాపాలన' అని తెలిపారు. కాంగ్రెస్ ది ప్రజల ప్రభుత్వం.. దొరల ప్రభుత్వం కానే కాదని స్పష్టం చేశారు. ప్రజల దగ్గరకే వెళ్లి దరఖాస్తు లు స్వీకరిస్తున్నామని వెల్లడించారు. 'వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం మనది. ప్రజాపాలన అందిస్తామని చెప్పి ప్రజలను ఒప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేశాం.

## తెలంగాణ నుంచి ప్రధాని మోదీకి

# 10 సీట్లు బహుమతిగా ఇవ్వాలి..

### కార్యకర్తలకు అమిత్ షా పిలుపు



హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో 35 శాతానికి పైగా ఓట్లు సాధించి.. తెలంగాణ నుంచి 10 సీట్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి బహుమతిగా ఇవ్వాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఒక రోజు తెలంగాణ పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో విచ్చేసిన అమిత్ షా.. కొంగరకలాన్‌లో నిర్వహించిన బీజేపీ విస్తృతస్థాయి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తెలంగాణలో ఒక్క ఎమ్మెల్యే సీటు మాత్రమే సాధించిందని.. అయితే తాజా ఎన్నికల్లో 8 సీట్లతో మెరుగైన ఫలితాలు సాధించామని చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కచ్చితంగా 64 సీట్లు నుంచి 95 సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే.. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 35 శాతానికి పైగా ఓట్లు సాధిస్తామని, 10 సీట్లకు పైగా గెలుస్తామని అమిత్ షా నమ్మకం వెలిబుచ్చారు. తమ ప్రభుత్వం మాదిగ సామాజిక వర్గానికి అండగా ఉంటుందని, ఆ వర్గానికి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

(మిగతా 2లో..)



## ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ప్రకటించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు జరుగుతాయి. మొదటి సెషన్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరగనున్న ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

# బీజేపీకి షాక్ తప్పదా..!

### ఈటలే కాదు.. ఆయన కూడా జంప్..



హైదరాబాద్: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. దీంతో ఇప్పుడు అన్ని పార్టీలు లోక్‌సభ ఎన్నికలపై ఫోకస్ పెట్టాయి. ఈ నేపథ్యంలోనే పలువురు నేతలు అధికార పార్టీ కాంగ్రెస్ గూటికి చేరతారంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈటలతో పాటు మరో ప్రముఖ బీజేపీ నేత కాంగ్రెస్ కండువా కప్పుకుంటారంటూ సోషల్‌మీడియాలో ప్రచారం జోరందుకుంది. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలోకి వస్తారంటూ హస్తం పార్టీకి చెందిన సోషల్‌మీడియా గ్రూపుల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఈటలతో పాటు కొండా విశ్వేశ్వర్ రెడ్డితో చర్చలు మొదలయ్యాయని..త్వరలోనే ఈ ఇద్దరు కమలం పార్టీకి షాకిస్తారని కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల టికెట్ ఇచ్చేందుకు హస్తం పార్టీ రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో మూడింట కాంగ్రెస్ విజయం సాధించింది. తాండూరు, వికారాబాద్, పరిగి స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి సైతం పార్టీ మార్పుపై పునరాలోచలన చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీ నుంచి అయితే గట్టి పోటీ ఇవ్వగలిగినప్పటికీ.. గెలుపు అనుమానమే. కొండా కుటుంబానికి కాంగ్రెస్‌తో అనుబంధం ఉండడంతో.. ఆయన ఆ పార్టీ పట్ల పాజిటివ్‌గానే ఉన్నారు. కొద్దిరోజులుగా ఆయన చేస్తున్న వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. 2014లో బీఆర్ఎస్ తరపున చేవెళ్ల నుంచి ఎంపీగా గెలిచిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. పార్టీ అగ్రనాయకత్వంతో విభేధాల కారణంగా 2018లో ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. తర్వాత 2021లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేపీ గూటికి చేరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందే కొండా పార్టీ మారుతారని ప్రచారం జరిగినప్పటికీ.. ఆ వార్తలను ఆయన ఖండించారు. మరీ తాజాగా జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించాల్సి ఉంది.




# ప్రజాపాలనతో అర్హులకే ప్రభుత్వ పథకాలు

## జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్

మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 28, ప్రజాపాలన : ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. గురువారం ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలం నర్సింగాపురం, చెన్నూర్ పట్టణంలోని మున్సిపల్ వార్డులు, కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యచరణ ప్రకారం గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్రమంలో ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు (ప్రభుత్వ సెలవులు మినహాయించి) ప్రతి రోజు ఉదయం 8 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం?ల వరకు, మధ్యాహ్నం 2 గం॥ల నుండి సాయంత్రం 6గం॥ల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 311 గ్రామపంచాయతీలు, 7 పురపాలక సంఘాలు ఉన్నాయని, ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న దరఖాస్తుల స్వీకరణ 1 వేయి 702 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులను నియమించి సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో స్త్రీ, పురుషులకు వేర్వేగా క్యూ లైన్లు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ కౌంటర్లు, త్రాగునీరు, టెంట్లు, కౌంటర్ల కొరకు టేబుళ్ళు, క్యూ లైన్ల కొరకు బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని, స్వీకరించిన దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ప్రతి దరఖాస్తుకు ఒక ప్రత్యేక సంఖ్యను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. దళారీ వ్యవస్థను నమ్మవద్దని, ఎవరైనా ప్రలోభాలకు గురి చేసినట్లయితే సమాచారం అందించాలని, వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారంటీల అభయాహస్తం పథకాన్ని వినియోగించుకోవాలి

### కార్పొరేటర్ సుభాష్ నాయక్



మేడిపల్లి, డిసెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలో పంచవటి కాలనీ పార్క్ లో అట్టహాసంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్ ప్రారంభించారు. డివిజన్ ప్రజలందరూ అభయ హస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ సుభాష్ నాయక్ తెలిపారు. అర్హులైన వారందరికీ అన్ని పథకాలు ఇవ్వాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పగడాల బాలరాజు కార్యదర్శి వరికల శ్రీనివాస్, శంకరా చారి, కూరెళ్ళా ఉపేందర్, మంచాల ప్రకాష్, జహంగీర్, ఎస్సీ కాలనీ అధ్యక్షులు రాధా కిషన్, నరసయ్య, గోవింద్ , శివ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం



చేవెళ్ల:(ప్రజాపాలన): ప్రజల వద్దకే పరిపాలన అందించేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని ముడిమ్యాల సహకారం సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల వరిధిలోని ముడిమ్యాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యకముంలో మండల వ్యవసాయ అధికారిణి తులసితో కలిసి పాల్గొని గ్రామ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సంధర్భంగా సహకారం సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలకు చేరువగా పాలన అందిచడానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన ప్రజాపాలన కార్యకమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అభయ హస్తం కింద అర్హులైన అబ్దిదారులు మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, కాంగైస్‌తోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల వద్దకే పాలన అందిస్తున్న వ్రభుత్వం కాంగెస్ అని, ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, వారు సభ్యులు, నాయకులు శేరి దర్శన్ తదతలులు ఉన్నారు.

## ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పార్వతి రాజేష్



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 28, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా కు చెందిన సీనియర్ పాత్రికేయులు పార్వతి రాజేష్ కు సముచిత స్థానం దక్కింది. ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయన నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో పూర్తి చేస్తానని రానున్న రోజుల్లో జర్నలిస్టుల పక్షాన తన గళం వినిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ పదవికి ఎంపిక చేసిన యూనియన్ జాతీయ అధ్యక్షులు కే. కోటేశ్వర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు రాజు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 28, ప్రజాపాలన : జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి గౌరవ వందనం వేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పూదరి తిరుపతి ,పట్టణ అధ్యక్షుడు నరేష్ లు మాట్లాడుతూ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు .కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో ప్రజాస్వామ్యము పరిణవిల్లుతుందని అన్నారు .మంచిరాల నియోజకవర్గంలో ప్రేమ్ సాగర్ రావు, సురేఖల నాయకత్వంలో పార్టీ ఎంతో పురోగతి సాధించిందని తెలిపారు. వారి కృషి మేరకే కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసిందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కంకన బద్ధులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ అనే మెడిసిన్‌కు 'ఎక్స్‌పైరీ డేట్' అయిపోయింది

(మొదటి పేజీ తరువాయి)

'భారత్ న్యాయ యాత్ర'ను మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు చేపట్టనున్నారని.. ఈ దెబ్బకు కేంద్రంలో కాంగ్రెస్ రావడం పక్కా అని రేవంత్ రెడ్డి చెప్పారు. బీజేపీ చెప్పే డబుల్ ఇంజన్ సర్కార్ అంటే.. ఆదానీ, ప్రధాని అని ఆయన అభివర్ణించారు. లోక్‌సభలో రాహుల్ గొంతు విప్పడంతో ఆదానీ ఇంజన్ ఆగిపోయి షెడ్‌కు వెళ్లిందని తూర్పారపట్టారు. ఇప్పుడు భారత్ న్యాయ యాత్రతో ప్రధాని ఇంజన్ ఆగిపోవడం ఖాయమని, దాన్ని షెడ్డుకు పంపడం తథ్యమని అన్నారు. దేశంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశాన్ని కాపాడుకుందామని.. ఇందుకోసం కాంగ్రెస్ శ్రేణులంతా పని చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## తెలంగాణ నుంచి ప్రధాని మోదీకి 10 సీట్లు బహుమతిగా ఇవ్వాలి..

(మొదటి పేజీ తరువాయి)

బీఅర్ఎస్, కాంగ్రెస్ రెండూ కుటుంబ పార్టీలేనని విమర్శించారు. తెలంగాణలో కుటుంబ పాలన నుండి విముక్తి పొందామని, దేశంలో కూడా కుటుంబ పాలన రాకుండా చూసుకోవాలని అన్నారు. 2024 జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా 350కి పైగా సీట్లు వస్తాయని.. ప్రతి కార్యకర్త పార్టీ నాది, దేశం మనది అనే భావనతో పని చేస్తే అఖండ విజయం సాధిస్తామని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం తొమ్మిది సంవత్సరాల్లో తొమ్మిది లక్షల కోట్లకు నిధులు ఇచ్చిందని అమిత్ షా అన్నారు.

**కుమ్ములాటలతో నష్టపోయాం.. లోక్ సభ ఎన్నికలలో అలా కాకూడదు**

వర్గ విభేదాల వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయామని తెలంగాణ భాజపా ముఖ్య నేతలకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. విభేదాలు లేకుండా కలిసి పనిచేయాలని ఆదేశించారు. గురువారం రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన అమిత్ షా హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా లోక్ సభ అభ్యర్థుల విషయంలో అమిత్ షా రాష్ట్ర నేతలకు కీలక సూచన చేశారు. నలుగురు సిట్టింగ్‌లు తిరిగి అదే స్థానాల నుంచి పోటీ చేయబోతున్నట్లు అమిత్ షా స్పష్టం చేశారు. . ప్రస్తుతం కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్, ఆదిలాబాద్ ఎంపీగా సోయం బాపురావు, నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అర్వింద్, సికింద్రాబాద్ ఎంపీగా కిషన్ రెడ్డిలు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ నలుగురికి మరోసారి అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరాశపరిచాయన్నారు. "30 సీట్లు వస్తాయని ఆశించాం.. కానీ, అనుకున్నన్ని సీట్లు సాధించలేదు. లోక్‌సభ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి. రాష్ట్రం నుంచి అత్యధిక ఎంపీ సీట్లు గెలిచేందుకు కృషి చేయాలి. సిట్టింగ్ ఎంపీలకే మరోసారి అవకాశం కల్పిస్తాం. మిగిలిన చోట్ల సర్వేల ఆధారంగా అవకాశం ఇస్తాం. ఈసారి అభ్యర్థులను త్వరగా ప్రకటిస్తాం" అని అమిత్ షా తెలిపారు. అంతకుముందు శంషాబాద్ విమానాశ్రయంలో అమిత్ షాకు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల రాజేందర్ స్వాగతం పలికారు. ఈ సమావేశం తర్వాత అమిత్ పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు.. ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.. అనంతరం అలయ కమిటీ అమ్మవారికి తీర్ధ ప్రసాదాలను, జ్ఞాపికను అమిత్ కు అందజేశారు..

## "ప్రజా పాలన"లో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



ఆసిఫాబాద్ డిసెంబర్ 28 (ప్రజాపాలన, ప్రతినిధి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన" కార్యక్రమంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్జులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలని, దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం ఎనిమిది గంటల నుండి, సాయంత్రం 6 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు.జిల్లాలో 365 గ్రామపంచాయతీలు, 1 పురపాలక సంఘం ఉన్నాయని, దరఖాస్తుల స్వీకరణ కొరకు 1 వేయి 335 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని,దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్ కార్జు, తెల్లరేషన్ కార్డు, జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గ పరిధిలోని సిర్పూర్ (టి) మండలంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ పోచయ్య,

## జనజాతర

హైదరాబాద్: తెలంగాణలో 'ప్రజా పాలన' కార్యక్రమం మొదలైంది. అధికార పార్టీ నేతలు, అధికారులు.. గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో కూడా నేతలు హుషారుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొన్ని చోట్ల బీఆర్ఎస్ నేతలు కూడా అధికారిక కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. హైదరాబాద్ లో జరిగిన 'ప్రజాపాలన' కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అభయహస్తంలో పైరవీలకు అవకాశం లేదన్నారు మంత్రి పొన్నం. ఈరోజు నుంచి జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు తప్పనిసరిగా అమలు చేసి తీరుతామని వెల్లడించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లో 'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలెవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని.. ఇది ప్రజా ప్రభుత్వమని చెప్పారు. ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం తమది అన్నారు. ప్రజాపాలన అందిస్తామని చెప్పి ఒప్పించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని, ఈ రాష్ట్రాన్ని, సంపదను ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు భట్టి. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలతో పాటు రేషన్ కార్డులు, ఇతర అవసరాల కోసం కూడా వినతిపత్రాలు, ఫిర్యాదులు అందజేస్తున్నారు ప్రజలు. ప్రజాపాలనకు తొలిరోజు పోటెత్తారు. మరోవైపు అభయహస్తం దరఖాస్తు ఫామ్ లు అందడం లేదని పలు చోట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ దరఖాస్తులను ఉచితంగా అందజేస్తుండగా.. కొంతమంది జిరాక్స్ సెంటర్ల వద్ద రూ.50 నుంచి రూ.100కు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి.

## బి ఎస్ పి పార్టీ పెద్దపల్లి పార్లమెంటు ఇన్చార్జిగా కాదాసీ రవీందర్ నియామకం




మంచిర్యాల టౌన్, డిసెంబర్ 28, ప్రజాపాలన : పెద్దపల్లి పార్లమెంటు ఎస్ సి నియోజకవర్గం ఇన్చార్జిగా కాదాసి రవీందర్ ను బి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బుధవారం నియమించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు ఇన్చార్జిగా తనను నియమించినందు కు రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయుటకు కృషి చేస్తానని అన్నారు.

## "ప్రజా పాలన" దరఖాస్తుల కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి: ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 28 (ప్రజాపాలన,ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని ప్రకడ్బందీగా చేపట్టాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు, గురువారం మండలంలోని మాలన్గొంది, ,కోసర, గ్రామంలో నిర్వహించిన "ప్రజా పాలన" దరఖాస్తుల కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్,తో కలిసి ప్రారంభించి,లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజా పాలన" కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నేనే డప్పు



పాదయాత్రలైనా
ఊరేగింపులైనా
నీ చిందులైనా,
విందులైనా కదిలేది!
డప్పు అంటే నేను!
నా డప్పే లేకపోతే
నీ పుట్టుక నీ పెళ్లి కే కాదు
కడకు వల్ల కాటికి నీ పాడె కదలదే
కడదాకా నీకు తోడుండేది నా డప్పే
నా డప్పుతో పెట్టుకోకు
అది ఘనఘణమనే చప్పుడే కాదు
కణ కణ మండే నిప్పురా
జాగ్రత్త బిడ్డ!
అది మండితే పెనుమంటలే
నా డప్పు అంట రానిది కాదు!
దాని జోలికొస్తే
అది శివతాండవ డమరుకమై
మిమ్ములను ఆడిస్తుంది
నా డప్పు అంటరానిది కాదని
మళ్లీ మళ్లీ చెప్తున్నా
డప్పు నా జీవితం నా సర్వస్వం
అందుకే డప్పు అంటే నేను!

నేను డప్పు కొట్టేనా
ఈ ధరణి దద్దరి ల్లేను
నేను డప్పు కొట్టేనా
నాలుగు దిక్కులు పిక్కటిల్లేను
నేను డప్పు కొడితే
ఉరుములై పిడుగులై కురిసేను
అంబురంబున సుక్కలు నేలరాలేను
నేను డప్పు కొడితే
నీ గుండె సవ్వడి దద్దరిలేను
జాగ్రత్త బిడ్డా !
అహోరు వింటేనే భరించలేవు
నా డప్పు అంటరానిదా?
నేను డప్పు కొడితేనే
జగన్నాథ చక్రం కదిలేది
నేను డప్పు కొడితేనే
అమ్మవారు పూనేది
భవిష్యవాన్ని చెప్పేది
నేను డప్పు కొడితేనే

**డా.. హెచ్. హనుమంత రాయుడు**
**అనంతపురము**

# ఆగని ఇసుక అక్రమ రవాణా

## ప్రభుత్వానికి ఆదాయానికి గండి చోద్యం చూస్తున్న అధికారులు



మధిర రూరల్ డిసెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆగని ఇసుక అక్రమ రవాణా ప్రభుత్వానికి ఆదాయానికి గండి చోద్యం చూస్తున్న అధికారులు ఇప్పటికైనా ఇసుక అక్రమ దారులు. అరికట్టాలినిమ్మకు నీరెతినట్లు వ్యవహరిస్తున్న మైనింగ్ శాఖ అధికారులుమంత్రి మాటను కూడా లెక్కచేయని ఇసుక అక్రమదారులు మున్సిపాలిటీలో అక్రమ ఇసుక రవాణా మళ్లీ మొదలైంది. కొద్ది రోజుల క్రితం ఆగిపోయిన ఇసుక రవాణాను తిరిగి అదివారం నుంచి ప్రారంభించారు. ఈ అక్రమ ఇసుక రవాణా మధిర పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం, టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం సమీప నుండి రవాణా జరుగుతున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఆయా శాఖల సిబ్బంది. మున్సిపాలిటీలో ప్రతిరోజు రాత్రి 9 గంటలకు మొదలయ్యి తెల్లవారుజామున 6 గంటల వరకు సుమారు 40 ఇసుక ట్రాక్టర్లు మధిర పట్టణంలోని రాయపట్నం ఏరు, మధిర ఏరు నుంచి పోటీలపడి అధిక స్పీడుతో అక్రమ రవాణా నిర్వహిస్తున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ల డ్రైవర్లకు కనీసం డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేకుండా కండిషన్లో లేని టాక్టర్లు ను తిప్పుతూ ఓవర్ స్పీడ్ తో ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తున్నారుగత కొద్ది రోజుల క్రితం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇసుక అక్రమ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినప్పటికీ వారికి లోకల్ లో సంబంధిత అధికారులు అండదండలతో అక్రమ ఇసుక రవాణా చేస్తూ అధిక ధనాన్ని సొంతం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి తీర్వ నష్టం చేకూర్చే వారికి అధికారుల అండ దండలు ఉండడం బాధాకరమని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆపివేలని కోరుకుంటున్నారు. నిత్యం ప్రతిరోజు రాత్రి రాయపట్నం రేవు, నడక బజార్ దివ్యసాయి మందిరం మధిర ఏరు నుండి మధిర పట్టణంలో అనేక నివాస గృహాలకు అధిక ధరలకు అమ్ముతు అధిక లాభాలు ఆర్జిస్తున్నారు. ప్రతిరోజు పట్టణంలోని సిమెంట్ బ్రిక్స్ కంపెనీ కు సంబంధించిన యజమాని ఐదు నుంచి 8 ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నప్పటికీ మధిర పట్టణంలో పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పోలీసు శాఖ వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలలో అనేక అనుమానాలకు దారితీస్తుందిమరి కొంతమంది ఈ అక్రమ ఇసుక రవాణా రాత్రి పూట చేసే సమయంలో చూసిన ప్రయాణికులు సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేసినప్పటికీ ఎటువంటి చర్య తీసుకోకపోవడం ఇసుక అక్రమ దారులకు పోలీసులు అండదండలు ఉన్నాయని వాదన వినిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత పై అధికారులు వెంటనే స్పందించి ప్రతిరోజు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఇసుక అక్రమ దళాలను నియంత్రించి ఇసుక అక్రమ రవాణా చేసే వారిని కఠిన చర్యలు తీసుకొని మరెవరు ఇసుక అక్రమ రవాణా చేయనికుండా చేయాలని స్థానికులు అధికారులు వేడుకుంటున్నారు.

## "ప్రజాపాలన" లో "ఆరోగ్య సూత్రాలు" ప్రచారం



మధిర డిసెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి: మండలం పరిధిలో గురువారం నాడు బయ్యారం గ్రామం ప్రజాపాలన గ్రామసభలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి ఆధ్వర్యంలో పారా మెడికల్ బృందం ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసి చిరువ్యాదులకు చికిత్స అందించినారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరివేక్ష కులు మధిర ఆశమిత్ర లంకా కొండయ్య ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంల ఆదేశాలు మేరకు డిసెంబర్ నెల నుండి ఫిబ్రవరి నెల వరకు దెబ్బది ఐదు రోజులు ఇంటిటికి పారా మెడికల్ సిబ్బంది తిరుగుతూ సాన్సు ఎస్ ఏ ఎన్ ఎస్ఏ సోషల్ అవేర్ నెస్ యాక్షన్ టూ న్యూట్రలైజ్ న్యూమోనియా సక్సెస్ ఫుల్లీఈ ప్రోగ్రాం ద్వారా యూనిసెఫ్ గైడెన్స్ ప్రకారం, అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని 5 సంవత్సరాలలోపు పిల్లలకు శ్వాసకోసవ్యాధులు బాధితపిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వహాస్పిటల్ కు పంపించాలి అని తెలియపరచి నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిలర్ సాహెబ్, ఐసిడిఎస్ సీడీపీఓ శారధా శాంతి హెచ్ఇఓ సనప గోవింద్ సర్పంచ్ గొర్రె ముచ్చు ప్రకాశమ్మ ఎంపీటీసీ చిలక బత్తిన జయ రాజు మరియు గ్రామ పెద్ద లు ప్రజా పాలన సిబ్బంది ఆరోగ్య సిబ్బంది ఎఎన్ఎమ్ లీల సునీలా హెచ్ఎ నాగేశ్వరావు, ఆశలు ఐకేపీ అంగన్వాడీ తదితరులు పాల్గొన్నారు.

## అభయహస్తం ఆరు గ్యారెంటీల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి**



మేడిపల్లి, డిసెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిది: .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తెలిపారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కమ్యూనిటీ హాల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రజా పాలన కార్యక్రమాన్ని కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డిప్రారంభించారు. కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి చేతుల మీదుగా డివిజన్ ప్రజలకు హభయాహస్త దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ అభయాహస్తం పథకాన్ని డివిజన్ ప్రజలందరూ సద్వినియోగించుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి,రాజు అధ్యక్షురాలు మంజుల, స్పెషల్ ఆఫీసర్ జానకి రాములు,వర్క్ ఇన్స్పెక్టర్ తిరుపతి, ఆర్ పి కవిత వార్డ్ ఆఫీసర్ వెంకటేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మధిర రూరల్ డిసెంబర్ 28 మండలం పరిధిలో వెంకటాపురం గ్రామంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల అమల కోసం ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈరోజు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సర్పంచి లక్ష్మి అధ్యక్షతన జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరు వంశీ బుచ్చిరాం, దుంప వెంకటేశ్వర రెడ్డి చక్రి తదితరులు పాల్గొన్నారు.

## అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి, డిసెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన అభయహస్తం,ప్రజాపాలన లో భాగంగా ఆరు గ్యారెంటీల ధరకాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్మతో కలిసి ప్రారంభించారు. పీర్జాదిగూడ నగర పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ కేంద్రాలలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ %ఁ% కమీషనర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ "హరిచందన దాసరి ఐఏఎస్" సందర్శించి ప్రజలతో




కొద్దిసేపు ముచ్చటించి ఏఏ పథకాలకు ధరకాస్తులు చేసుకుంటున్నారు, ఇక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకోవడంతో పాటు లబ్ధిదారుల ధరకాస్తులను పరిశీలించారు. ప్రజలకు పథకాలు పట్ల అవగాహన కల్పించడంతో పాటు ధరకాస్తులు నింపడంలో పూర్తి సహకారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలకు సంబదించిన వివరాలు ఈ దరఖాస్తు పత్రంలో పొందుపరిచిందని ప్రజలు ఆ దరఖాస్తు పత్రాన్ని నింపి.. అధికారులకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ దరఖాస్తు పత్రంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత.. అయిదు పథకాల వివరాలు ఈ ఫారంలో ఉన్నాయని ప్రతి పథకానికి వేర్వేరుగా దరఖాస్తు చేసుకోనవసరం లేకుండా.. ఏ పథకానికి అర్హులైనవారు ఆ పథకానికి అవసరమైన వివరాలు మాత్రమే దరఖాస్తు ఫారంలో నింపాల్సి ఉంటుందని సూచించారు. అన్ని పథకాలకూ అర్హులైనా ఒకే దరఖాస్తులోని ఆయా వివరాలు నింపితే సరిపోతుందని దరఖాస్తు ఫారంతో పాటు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు,కరెంట్, గ్యాస్ బిల్, దరఖాస్తుదారు ఫొటో అధికారులకు ఇచ్చి రశీదు పొందాలని ఆ తర్వాత దరఖాస్తులన్నిటినీ స్క్రూటినీ చేసి ఎవరెవరు, ఏ పథకానికి అర్హులో ప్రభుత్వం నిర్ణయించి అర్హులైన లబ్దిదారులకు పథకాలు అమలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిఎంఎ అడిషనల్ డైరెక్టర్ జాన్ సాంసన్, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బండారి మంజుల రవీందర్, ఏసిపి శ్రీనివాస్ నాయకులు బండారి రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించమంటే బెదిరిస్తున్నారు: బాధితుల ఆరోపణ...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): తమ కంపెనీ ద్వారా ముడి సరుకు సప్లై చేయించుకుని ఆ తరువాత ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించమంటే బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేసిన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సి పి ఎం హైదరాబాద్ కార్యదర్శి శ్రీనివాస్ తో కలిసి బాధితులు మాట్లాడారు. ఆమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ లో ఆమోద గ్రూప్ ఐరన్, స్టీల్, ( జగ్గయ్య పేట ) బెనిట్ కంపెనీ ( కడప ) లకు తమ కంపెనీల ద్వారా బొగ్గు సరఫరా చేశామని, ఐతే సదరు కంపెనీ ద్వారా నెల్లూరు కి చెందిన రమేష్ ఎంటర్ప్రైజెస్ అనే సంస్థ కు 4.9కోట్లు ,ఆమోద సంస్థ నుంచి కృష్ణపట్నం కు ట్రాన్స్పోర్ట్ చేసిన సాహితి ట్రాన్స్పోర్ట్ కు 1.9 కోట్లు బకాయిలు, అరిపుల్ల ట్రాన్స్పోర్ట్ కు 61 లక్షల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఐతే గత నాలుగు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా ఆమోద సంస్థ యాజమాన్యం బెదిరింపులకు గురి చేస్తున్నదని ఆయా సంస్థల ప్రతినిధులు రమేష్,మల్లికార్జున రెడ్డి, షఫీక్ ఖాన్ లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా తమకు రావలసిన బకాయిలు రాకపోవడంతో అత్యంత దీన పరిస్థితులను తమ కుటుంబాలు ఎదుర్కొంటున్నామని, కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఆమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి కొండలరావు, డైరెక్టర్ సతీష్ వైఎస్ షర్మిలకు అత్యంత సన్నిహితులని,సతీష్ పై అనేక అవినీతి ఆరోపణలు ఇప్పటికే ఉన్నాయని,ఆమె అండతో ఆమోద సంస్థ యాజమాన్యం తమకు రావలసిన బాకీలు ఇవ్వకుండా ఎగ్గొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారంటూ బాధితులు ఆరోపించారు. గతంలో తాము బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని,ఐతే బాకీలు ఇవ్వవలసిన విషయాన్ని, మీడియాలో చెప్తే ప్రాణాలు తీస్తామని ఆమోద సంస్థ యాజమాన్యం బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. కొండల రావు, సతీష్ లతో తమకు ప్రాణభయం ఉందని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### 6 గ్యారంటీలను ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలి: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' 6 గ్యారంటీలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభయహస్తం ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సత్యా నగర్ కమ్యూనిటీ హాల్, న్యూ స్వరూప్ నగర్, భరత్ నగర్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 6 గ్యారంటీ కార్యక్రమాన్నిఅధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసిందని నేటి నుంచి జనవరి 6 వరకు వార్డుల్లో ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించనున్నారు. డీఈ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నాలుగు బృందాలను నియమించారు. వారి నేతృత్వంలో పథకాలకు సంబంధించిన వివిధ శాఖల మండల అధికారులు సభ్యులుగా ఉంటారని వారి నేపథ్యంలో సౌకర్యవంతంగా ఉండేలా షెడ్యుల్ రూపకల్పన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు అరటికాయల భాస్కర్, పోగుల నర్సింహారెడ్డి, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగీతం లో ప్రతిభ కనబరిచిన కలకోట సన్నీ

మధిర,బోనకల్ ప్రజా పాలన ప్రతినిధి: కాదేది సంగీతానికి అనర్హము అంటూ మృదంగము, డోలక్, డప్పు,క్యాషియో లాంటి సంగీత పరికరాలతో సహవాసం చేస్తూ మరో ఏకలవ్యునిలా సంగీతము సాగరంలో అపార ప్రతిభను కనుపరుస్తున్నాడు. యంగల ఆశిక్ అజయ్ కుమార్ (అలియాస్ సన్నీ),బోనకల్ మండలంలోని కలకోట గ్రామానికి చెందిన యంగల సన్నీ చిన్ననాటినుండే సంగీతం పట్ల మక్కువ చూపుతూ సరిగమల జడివానలో శృతులు పలికించే సంగీత ఝరి, వంపు సొంపుల నాదాల అల్లికల మీద మృదంగ వాయిద్య విన్యాసమే కాదు ఖంఠ స్వరముతో క్రైస్తవ పాటలు పాడుతూ గమకాలను అవలీలగా అధిరోహిస్తూ శబ్ద తరంగాలను సునాయాసముగా పరికరముల మీద వాయిస్తూ అందరి దృష్టిని ఆకర్షస్తున్నాడు,ఆధ్యాత్మిక మీటింగులే కాదు, రాజకీయ సభల్లో తన ప్రతిభను కనబరుస్తూ,కళాకారుల బృందాలతో సహితం చిర్ర చిటికెన వ్రేలున పూని నాద విన్యాసంలో మునిగి చిందులేస్తుంది,అంతేకాదు సినీ ఇండస్ట్రీ లో కూడా షో లలో పాల్గొంటూ అసిస్టెంట్ కెమెరా మ్యాన్ గా పనిచేస్తున్నాడు. అతని ప్రతిభను గుర్తించి తల్లి దండ్రులు చిన్న నాటినుండి ప్రోత్సాహిస్తున్నారు, తమ్ముడు కౌశిక్ విజయ్ కుమార్ సహితం సంగీత పరికరాలను ప్లే చేయటం కొసమెరుపు , పాస్టర్ దినకరణ్ మ్యూజిక్ ని ప్రేరణగా తీసుకొని ముందుకు వెళుతున్నారు ఇతను కలకోట గ్రామ సర్పంచ్ యంగల దయామణి అమరయ్య ల జ్యేష్ఠ కుమారుడు,తల్లీ తండ్రి ఉన్నత విద్యావంతులు కావటం విదితమే,వర్ధమాన కళాకారుడు అయిన సన్నీ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిద్దాం.

## ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ మంజుల రవీందర్



మేడిపల్లి, డిసెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రవీందర్ మాట్లాడుతూ ఈ దరఖాస్తు పత్రంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత.. అయిదు పథకాల వివరాలు ఈ ఫారంలో ఉన్నాయని, అభయాహస్తం పథకాన్ని డివిజన్ ప్రజలందరూ సద్వినియోగించుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, నాయకులు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్మరి గ్రామంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మన్మరి గ్రామంలోని అంబేద్కర్ స్టాచు దగ్గర కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు అప్పటినుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు దేశ ప్రజలకు అందించింది అని గుర్తు చేశారు దేశంలో కుల మతాలను కలుపుకుపోయే తత్వం కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి ఎలా వచ్చిందో అలాగనే మరి నాలుగు నెలల్లో భారతదేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని గుర్తు చేశారు ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు అలాగే రాష్ట్ర అభివృద్ధి త్వరితగతిన పూర్తి చేస్తుందని అన్నారు రాష్ట్రాన్ని అప్పులోకుప్పగా మార్చి దీనస్థితికి దిగదార్చిందని అన్నారు భవిష్యత్ ఐదేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి ప్రతి బీద మధ్యతరగతి ప్రజలను సుఖ సంతోషాల బాటలో నడిచేటట్టు చూస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 29, డిసెంబరు 2023**

## ఆరు గ్యారంటీలు...వడివడిగా అడుగులు!

ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే రోడ్లు, రవాణా సౌకర్యం బాగా ఉండాలి. ఇవి రెండూ బాగున్నప్పుడే కావాల్సిన అభివృద్ధిని సాధించవచ్చు. ఇదే కాకుండా మహిళలు అన్ని రంగాలలో రాణించడం కూడా ముఖ్యం. మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం అనేది అందరికీ తెలిసిందే. ఈ రెండింటీలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం అనే వాగ్దానం చేసింది. సాధారణంగా ఎన్నికల సమయంలో పార్టీలు మేనిఫెస్టోలలో అనేక అంశాలను చేర్చడం, ప్రచార సమయంలో హామీలు ఇవ్వడం చూస్తుంటాం. కానీ ఇచ్చిన హామీని ప్రభుత్వం వచ్చిన వారంలోపే అమలు చేయడం హర్షించదగిన విషయం. ఇదే కాకుండా, ప్రమాణ స్వీకారం సందర్భంగా ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తొలి సంతకాన్ని కూడా ఆరు గ్యారంటీల హామీలపైనే చేయడం ప్రజా పాలనలో తొలి అడుగుగా చెప్పుకోవచ్చు. హామీలు ఇవ్వడం కాదు, వాటిని అమలు చేస్తామనే సందేశాన్ని ఇక్కడ ప్రజలకు ఇచ్చారని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కూటమే కావచ్చు. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అదే కాంగ్రెస్‌కు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారం మాత్రం దొరకలేదు. తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఇచ్చిన హామీలలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 5లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పెంచడం... వీటిని అమలు చేశారు. అంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నది స్పష్టం. సీఎంగా రేవంత్‌రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్‌ల సమా వేశంలోనూ ప్రభుత్వ పాలనాంశాలతో పాటు 6 గ్యారంటీల అమలు గురించే చర్చించిన విషయం తెలిసిందే. ప్రజా పాలనలో అనేక సంస్కరణలు, మార్పుల దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తూ పోతుంది. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి, వాటి పరిష్కారానికి ప్రభుత్వమూ అధికార యంత్రాంగమూ చేపట్టాల్సిన చర్యలు ఏమిటన్న అంశాలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన వస్తున్నది. ముఖ్యమంత్రి, మంత్రుల నుంచి ప్రభుత్వ విభాగాల వారీగా ఉన్నత అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజల నుంచి వస్తున్న అర్జీలను వారంలో రెండు రోజుల చొప్పున స్వీకరిస్తూనే ఉన్నారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, తీర్చాల్సిన సమస్యల వారీగా ఒక సిటిజన్ చార్ట్ ప్రకారం పరిష్కరించే వ్యవస్థను సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తెస్తే ప్రజాపాలన ఫలితాలు ప్రజలకు వరాలుగా మారే అవకాశం ఉంటుంది. ఇదే ప్రజావాణిని గ్రామ స్థాయి నుంచి కూడా ఫిర్యాదులను స్వీకరించే ఆన్‌లైన్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తెస్తే ప్రజలకు కొంత భారం తగ్గే అవకాశం కూడా ఉంటుంది. ప్రజా పాలనను మరింత సమర్ధవంతంగా నిర్వర్తిం చేందుకు కాంగ్రెస్ సర్కార్ అభయహస్తం గ్యారంటీల అమలే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు అభయహస్తంలోని 6 గ్యారంటీలకు అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆరు గ్యారంటీలలో ఉన్న అన్ని రకాల పథకాలు ఒకే దరఖాస్తుపై రాసి ఇచ్చే సదుపాయాన్ని కల్పించారు. కేవలం ఆధార్ కార్డు ఉంటే చాలు, రేషన్ కార్డు లేకున్నా కూడా ఫర్వాలేదంటూ ప్రభుత్వం ప్రకటిం చడంతో అర్హులందరికీ దరఖాస్తు చేసుకునే అవకాశం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగాన్ని సిద్ధం చేసింది. పల్లె నుంచి పట్టణంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తు స్వీకరించేందుకు కావాల్సిన ఏర్పాట్లు కూడా జరిగిపోయాయి.రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైంది. 6 గ్యారంటీల అమలుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. అయినప్పటికీ 6 గ్యారెంటీల అమలు సాధ్యాసాధ్యాల మీదే చర్చ జరుగుతుంది. 'మహాలక్ష్మి'లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహి?ళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా కింద ఏటా రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15,000 పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు రూ. 12,000 ఆర్థిక సాయం, గృహజ్యోతి కింద ఇళ్లల్లో వాడే 200 యూనిట్ల కరెంటు ఉచితం, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు, చేయూత కింద పింఛనుదారులకు నెలకు రూ. 4,000 పింఛను, ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం, ఇందిరమ్మ ఇళ్ల కింద ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటిస్థలం, యువ వికాసం కింద విద్యార్థులకు రూ. 5లక్షల పరిమితితో విద్యా భరోసా కార్డు, తదితర హామీలున్నాయి. వీటిలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల కరెంటు ఉచితం. వీటి గురించి ఒకసారి పరిశీలిస్తే ఈ రెండూ కూడా అర్హులైన వారికి అందాల్సిందే. ఆర్టీసీ ఛార్జీ కిలోమీటరు పైస పెంచినా, విద్యుత్తుకు యూనిట్‌కు రూపాయి పెంచినా ప్రజలు రోడ్లు ఎక్కి ఆందోళనలు చేసిన సందర్భాలను మనం చూశాం. అంటే ఇవి రెండూ కూడా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు నిత్యావసరాలుగానే భావించాలి. ఆరు గ్యారంటీల అమలు ప్రభుత్వానికి భారంగా మారుతుందనే చర్చ ఉంది. ప్రజా సంక్షేమాన్ని చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. ఇవ్వన్నీ కూడా అర్హులైన ప్రజల కోసమే. ఆడీ కారున్న మహిళలు ఆర్టీసీ బస్సుల్లో తిరిగే పరిస్థితి ఉండదు కదా. ఇంట్లో నాలుగు ఏసీలుంటే 200 యూనిట్ల పథకానికి అర్హులు కాదు. ఇళ్లు లేని పేదలకు గృహాలు నిర్మించి ఇవ్వాల్సింది ప్రభుత్వ బాధ్యతే. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన ఉద్యమకారులను సైతం ఆదుకోవాల్సింది కూడా ప్రభుత్వమే. రైతులను, కౌలు రైతులను, వ్యవసాయ కూలీలను సైతం ఆదుకునేందుకు రైతు భరోసాను ప్రకటించింది. అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత చదువులకు రూ.లక్షల్లో ఉన్న కాలేజీ ఫీజులకు ఏడాదికి కేవలం రూ. 35వేలు మాత్రమే ఇస్తోంది. దీంతో పేద, మధ్య తరగతి విద్యార్థులపై ఫీజుల భారం పడుతూంది. విద్యా భరోసా కార్డుతో ఈ వర్గాలకు నాణ్యమైన ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభించనుంది. ప్రభుత్వాలు, పాలకులు వారి సొంత ఆలోచనలు, నిర్ణయాలతో ప్రజలకు అవసరం లేని ఎన్నో రకాల పనులను చేస్తూ ఉంటారు. ఇలాంటి ప్రాజెక్టు పనులతో నేటికి కూడా ఫలాలు అందిన పరిస్థితి లేదు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# మతోన్మాద ఫాసిజం పై పౌరసమాజం సంఘటితం కావాలి

అన్ని సామాజిక మరియు రాజకీయ శక్తులు, వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో, బీజేపీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికి తీవ్రంగా కృషి చేయాలి. భారతదేశాన్ని ఒక మతతత్వ రాజ్యంగా మార్చే ఆరెస్సెస్ ఎజెండాను తిప్పికొట్టేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు చర్యలు తీసుకోవాలి. ఫాసిజం మరియు నియంతృత్వం మధ్య గుణాత్మక వ్యత్యాసం మసకబారుతోంది. ఫాసిజం కూడా నియంతృత్వమే, కానీ ప్రతి నియంతృత్వం ఫాసిజం కాదు. ఫాసిజం సమాజంలో ఒకటి లేదా కొన్ని విభాగాలను (మైనారిటీ వర్గాలు) 'ఇతరులు'గా ప్రదర్శిస్తుంది. ఇది మైనారిటీలను 'మెజారిటీ ప్రజలకు' శత్రువులుగా చిత్రీకరిస్తుంది. ఇది దేశ అభివృద్ధికి అవరోధాలుగా మరియు దేశ భద్రతకు ముప్పుగా చూపుతుంది.' ఫాసిస్ట్ శక్తులు మైనారిటీలకు వ్యతిరేకంగా మెజారిటీ ప్రజానీకాన్ని సమీకరించి జాతి ప్రక్షాళన వరకు కూడా వెళ్తాయి. జర్మనీలో, తొంభై లక్షల మంది యూదులలో, ఫాసిజం అరవై లక్షల మంది ప్రాణాలను బలిగొంది. నిజానికి, మైనారిటీ మరియు మెజారిటీ ఆలోచనల సూత్రీకరణలోనే కుట్ర ఉంది. భారతదేశంలో, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాత్రమే మైనారిటీలను 'ఇత రులు'గా చిత్రీకరిస్తుంది, వారిని 'అభివృ ద్ధికి అడ్డంకులు', 'దేశ భద్రతకు బెదిరింపులు' 'శత్రువులు'బీ వారికి వ్యతిరేకంగానే ఆరెస్సెస్ గత వందేళ్లుగా తన సిద్ధాంతాన్ని మరియు సంస్థను నిర్మించుకుంది. అటువంటి సిద్ధాంతాన్ని రూపొందించి, దానికి తగిన నిర్మాణాన్ని సిద్ధం చేసిన ఆర్‌ఎస్‌ఎస్‌ను మాత్రమే ఫాసిస్ట్ సంస్థగా పిలుస్తాము. కాంగ్రెస్ తీరు వేరు. ఇందిరా గాంధీ హత్యకు గురైనప్పుడు, పెద్ద ఎత్తున సిక్కు వ్యతిరేక అల్లర్లు చెలరేగాయి, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అనుమతించి ప్రోత్సహించింది, సిక్కు వ్యతిరేకత కాంగ్రెస్ సిద్ధాంతంలో భాగమని మనం చెప్పలేము. అవిభక్త ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఒకసారి ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి, చెన్నారెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టడానికి మత కలహాలు సృష్టించిన అనుభవం మనకు ఉంది. ఆ మత కలహాల సంఘటనలు-అవకాశవాదంగా మతపంౖమైనవి శోచనీయమైనవి, అవి కూడా తక్షణ రాజకీయ అవసరాల కోసం సృష్టించబడ్డాయి కానీ దైవపరిపాలనా రాజ్య స్థాపన కోసం కాదు. ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి వంటి ఆధిపత్య భావజాలాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ విశ్వసించలేదు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనారిటీలకు వ్యతిరేకంగా మెజారిటీ వర్గాలను ప్రేరేపిం చలేదు. రాజ్యహింస సర్వసాధార ణమైపోయింది, బీజేపీ పాలనలో ఉన్నా, ఇతర పార్టీల పాలనలో ఉన్నా అన్ని ప్రభుత్వాలు ప్రజల, రాజకీయ ప్రతిపక్షాల ప్రాథమిక హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయి. అయితే, బీజేపీ తప్ప మరే పార్టీ కూడా ఒక మతానికి చెందిన వారిని మరో మతానికి చెందిన వారిపై రెచ్చగొట్టడం లేదుబీ బిజెపి తప్ప మరెవ్వరూ సమాజంలోని ఒక వర్గాన్ని 'ఇతరులు' 'బయటి వ్యక్తులు'గా ప్రదర్శించరు. ప్రముఖ మార్క్సిస్ట్ రచయిత డేవిడ్ హార్వే మాటలలో , "పెట్టుబడిదారీ వ్యవస్థలో, ప్రజలు శ్రమ లేకుండా తమ హక్కులను పొందలేరుబీ ప్రజలు తమ స్వంత పోరాటాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలి రక్షించుకోవాలి". నేడు, అన్ని రాజకీయ నిర్మాణాలు నియంతృత్వ పాలనను పాటిస్తున్నాయి. ప్రజలు కొంతకాలంగా నియంతృత్వ పాలనతో జీవిస్తున్నారు. కానీ ఇప్పుడు మన ముందు జడలు విప్పిన ఫాసిజం, గుణాత్మకంగా భిన్నమైన పాలన, దాని బీజాలు వంద సంవత్సరాల క్రితం నాటబడ్డాయి. ఆర్‌ఎస్‌ఎస్ (సంఘ్ పరివార్) నాయకత్వంలో ఫాసిజం దాని రెండు కోణాలైన కమ్యూనలిజం మను ధర్మాన్ని దూకుడుగా ప్రదర్శిస్తోంది. ఆధిపత్య మతోన్మాదంపై నియంతృత్వం నిర్మించబడినప్పుడు, అది ఫాసిజం రూపాన్ని తీసుకుంటుంది. కార్పొరేట్ క్యాపిటల్ లూటీ ఎజెండాను ముందుకు నెట్టడం ద్వారా మాత్రమే సంఘ్ పరివార్ శక్తులు తమ 'హిందూ రాష్ట్ర' ఎజెండాకు మద్దతు పొందగలవు. అందుకే, తమ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు, కార్పొరేట్ల సాధారణ ప్రయోజనాలను పరిరక్షిస్తున్నారు, మరీ ముఖ్యంగా ఎంపిక చేసిన కొన్ని కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వారు ఎంచుకున్న కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం చూపుతున్న పక్షపాతం అన్ని పరిమితులను అధిగమించింది. సంఘ్ పరివార్ మతోన్మాద కార్యకలాపాలు కార్పొరేట్ దోపిడిని పెంచి పోషిస్తూ వాస్తవ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయన్నది నిజం. అయితే, అంతకు మించి ఇలాంటి కార్యకలాపాలు దేశాన్ని 'హిందూ రాష్ట్రం' (ఒక మతతత్వ రాజ్యం) వైపు నడిపిస్తున్నాయి. కొందరు సంఘ్ పరివార్ చర్యలను "అసలు సమస్యల నుండి పరధ్యానం"గా మాత్రమే కొట్టిపారేశారు. ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి. ఆరెస్సెస్ ఈ అహేతుక, ఉన్మాద, భావజాలం ఆధారంగా శిక్షణ పొందిన మరియు వ్యవస్థీకృత ప్రైవేట్ సైన్యాన్ని కలిగి ఉంది. కాబట్టి, సంఘ్ పరివార్ శక్తులు అనుసరిస్తున్న మతోన్మాద కార్యకలాపాలు వాస్తవ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి సహాయ పడతాయి, అయితే వారు 'హిందూ రాష్ట్ర' యొక్క అంతిమ లక్ష్యంగా బాటలు వేయడానికి నిర్దేశించబడ్డారని అర్థం చేసుకోవాలి. ప్రస్తుత పరిస్థితిలో మంచి విషయమేమిటంటే, భారతీయ ప్రజలు ఇంకా మతోన్మాదులుగా మారలేదు. బీజేపీ దుష్పరిపాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. అందుకే చాలా రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయింది. బెంగాల్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో బీజేపీ వరుసగా ఓడిపోయింది. మీడియా పాత్ర నిష్పక్షపాతంగా ఉంటే వారు మరిన్ని పరాజయాలను ఎదుర్కొనేవారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో, బిజెపి మరియు దాని మిత్రపక్షాలు అధికారంలోకి రాకుండా నిరోధించడానికి వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక మరియు ప్రతిపక్ష శక్తులు విశ్వప్రయత్నాలు చేయాలి. దేశంలో పౌరసమాజం పెద్ద ఎత్తున పనిచేయాలి. ఎన్నికల గడువు సమీపిస్తున్నది, అవకాశవాద పార్టీలను, మతతత్వ పార్టీలను ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో మనువాద మతోన్మాద ఫాసిస్ట్ ధోరణి పేట్రేగిపోతున్నది. హిందుత్వ కార్డును ముందుకు తీసుకెళ్లడంలో మతోన్మాద శక్తులు సఫలీకృతం అయ్యారు. మతసామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం ప్రతి మనిషి జీవన విధానం కావాలని ప్రజలు గ్రహించినపుడే పరిస్థితి మారుతుంది. మత విద్వేషాలను ప్రేరేపించే విధానాలు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదకరమని ప్రజలు గ్రహించాలి. మెరుగైన సమాజానికి మూలస్థంభాలైన విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యావరణం, సాధికారత, విలువలు, సామాజిక సమగ్రతను ప్రజలు విస్మరించి కేవలం మతం పట్టుకుని వేలాడితే పెను ప్రమాదం అని గ్రహించాలి. కర్ణాటకలో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారాన్ని కోల్పోయినప్పటికీ మతోన్మాద ప్రమాదం ఏమాత్రం తగ్గలేదు. కోల్పోయిన అధికారాన్ని సంపాదించేందుకు ఎలాంటి ముసుగులు లేకుండా నేరుగా హిందూత్వ కార్డును ముందుకు తీసుకు వచ్చేందుకు పూనుకుంటున్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మతోన్మాదాన్ని పెంచే వారి వైఖరి కొనసాగుతూనే ఉన్నది. మతోన్మాదం అది మెజారిటీ తరహా అయినా మైనారిటీ తరహా అయినా ప్రమాదకరమే. అన్ని రకాల మతోన్మా దాన్ని నిశితంగా వ్యతిరేకించాలి, ప్రతిఘటించాలి. బీజేపీ ప్రభుత్వ విధానాలు, సంఘ పరివార్ కార్యక్రమాలు లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయాలు పునాదులను ధ్వంసం చేస్తున్నా యి.సంఘపరివార్ శక్తుల విభజనవాద, ఫాసిస్తుతరహా చర్యలు శ్రామిక ప్రజాల వర్గ ఐక్యతను, దేశసమగ్రతను దెబ్బ తీస్తున్నది. బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ, సైన్యం మరియు పోలీసు వ్యవస్థ మొత్తం సంఘ్ పరివార్ శక్తులతో నిండిపోతుంది. అప్పుడు పార్లమెంటు రద్దు చేయబడవచ్చు లేదా పూర్తిగా పనికిరానిదిగా మారవచ్చు. ఎన్నికలలో ఫాసిజాన్ని ఓడించడం ఎంత ముఖ్యమో, సాంస్కృతిక రంగంలో సంఘ్ పరివార్ కమ్యూనలిజం మరియు మనువాది సంస్కృతి (అగ్రవర్ణ, బ్రాహ్మణ సంస్కృతి) మూలాలను బహిర్గతం చేయడం కూడా అంతే ముఖ్యం. ఆర్థిక రంగంలో పోరాటాలను కూడా కొనసాగించాలి ఉధృతం చేయాలి.సంఘ్ పరివార్ యొక్క ప్రతి కదలిక మతతత్వం మరియు మను ధర్మం ఆధారంగా 'హిందూ రాష్ట్ర' స్థాపన లక్ష్యంగా ఉంది. 'హిందూ రాజ్యం' కేవలం ఎన్నికల జిమ్మిక్కు లేదా ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించే మార్గం కాదు. అదే వారి లక్ష్యం. అటువంటి లక్ష్యాన్ని సాధించడం సాధ్యం కాకపోవచ్చుబీ అది సాధించినా, జర్మనీలో చేసినట్లుగా అది రద్దు చేయబడుతుంది. కానీ ఫాసిజం అభివృద్ధిని ఇప్పుడు ఆపకపోతే, మనం మునుపెన్నడూ లేని విధంగా రక్తపాతాన్ని చూస్తాము మరియు ఇది కనీసం రెండు లేదా మూడు దశాబ్దాల వరకు ఆగదు. ఫాసిజం సమాజాన్ని అంధకారంలోకి నెట్టగలదు. దేశంలో మనువాద మతోన్మాద ఫాసిస్ట్ ధోరణి పేట్రేగిపోతున్నది. హిందుత్వ కార్డును ముందుకు తీసుకెళ్లడంలో మతోన్మాద శక్తులు సఫలీకృతం అయ్యారు. మతసామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం ప్రతి మనిషి జీవన విధానం కావాలని ప్రజలు గ్రహించినపుడే పరిస్థితి మారుతుంది. మత విద్వేషాలను ప్రేరేపించే విధానాలు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదకరమని ప్రజలు గ్రహించాలి. మెరుగైన సమాజానికి మూలస్థంభాలైన విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యావరణం, సాధికారత, విలువలు, సామాజిక సమగ్రతను ప్రజలు విస్మరించి కేవలం మతం పట్టుకుని వేలాడితే పెను ప్రమాదం అని గ్రహించాలి. కర్ణాటకలో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారాన్ని కోల్పోయినప్పటికీ మతోన్మాద ప్రమాదం ఏమాత్రం తగ్గలేదు. కోల్పోయిన అధికారాన్ని సంపాదించేందుకు ఎలాంటి ముసుగులు లేకుండా నేరుగా హిందూత్వ కార్డును ముందుకు తీసుకు వచ్చేందుకు పూనుకుంటున్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మతోన్మాదాన్ని పెంచే వారి వైఖరి కొనసాగుతూనే ఉన్నది. మతోన్మాదం అది మెజారిటీ తరహా అయినా మైనారిటీ తరహా అయినా ప్రమాదకరమే. అన్ని రకాల మతోన్మాదాన్ని నిశితంగా వ్యతిరేకించాలి, ప్రతిఘటించాలి. బీజేపీ ప్రభుత్వ విధానాలు, సంఘ పరివార్ కార్యక్రమాలు లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయాలు పునాదులను ధ్వంసం చేస్తున్నా యి.సంఘపరివార్ శక్తుల విభజనవాద, ఫాసిస్తుతరహా చర్యలు శ్రామిక ప్రజాల వర్గ ఐక్యతను, దేశసమగ్రతను దెబ్బ తీస్తున్నది.

**డా. యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

# కేరళ గవర్నర్ దిక్కుమాలిన చర్యలు




ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లోని గవర్నర్లు కేంద్రంలోని పాలక పార్టీ రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకెళ్లే సాధనాలుగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, అభివద్ధి కార్యకలాపాలు నెరవేరకుండా ఇబ్బందులు పెట్టడవే పనిగా పెట్టుకున్నారు.కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ పాత్ర తీవ్ర విఘాతం కలిగించేదిగాను, అసహ్యకరంగాను ఉంది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ఎని మిది బిలుల ను ఆయన ఆమోదం తెలపడం కానీ, బిల్లులను పున్న పరిశీలన కోసం అసెంబ్లీకి తిరిగి పంపడం కానీ చేయకుండా అలానే తొక్కిపట్టి ఉంచుతున్నారు. వీటిలో రెండు బిల్లులను రెండేళ్లుగా ఆయన వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. అసెంబ్లీ ఆమోదించిన బిలులను తొక్కిపట్టుకు కూర్చొన్న పంజాబ్ గవర్నర్ నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు స్పందిస్తూ, గవర్నర్‌కు అలాంటి హక్కు లేదని స్పష్టం చేసింది.ఇదే అంశంపై కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు, దీనిపై ఒక నివేదిక ఇవ్వాలని రాజ్‌భవన్ కార్యదర్శిని ఆదేశించింది. ఇంతలో గవర్నరు ఒక బిల్లుకు ఆమోదం తెలిపి, మిగతా ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 ప్రకారం, కొన్ని బిల్లులను మాత్రమే రాష్ట్రపతికి పంపవచ్చు కాబట్టి ఇది ఒక మోసపూరిత చర్య. ఈ బిల్లులను రాష్ట్రపతికి పంపడం ద్వారా, వాటిని శాశ్వతంగా పాతర వేయడానికి వీలు కల్పించడమే. రాష్ట్రపతికి నివేదించిన బిల్లులకు మోక్షం ఎప్పుడు లభిస్తుందో తెలీదు. ఇందుకు సంబంధించి రాజ్యాంగంలో నిర్దిష్ట కాలపరిమితి ఏదీ లేనందున వాటిని నిరవధికంగా నిలిపివే యబడతాయి.ఇటువంటి చర్యల ద్వారా అసెంబ్లీ శాసన నిర్మాణ అధికారాలను అడ్డుకోవడంతో పాటు, ఖాన్ ఇప్పుడు ఆరెస్సెస్-బిజెపి సిబ్బందితో విశ్వవిద్యాలయ నిర్ణయాధికార సంస్థలను నింపేందుకు బరితెగించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హొదాలో గవర్నర్ విశ్వవిద్యాలయ సెనేట్‌లో నిర్దిష్ట సంఖ్యలో నామినేటెడ్ సీట్లను భర్తీ చేయాల్సి ఉంటుంది. కేరళ యూనివర్శిటీ విషయానికి వస్తే, 23 మంది నామినేటెడ్ సభ్యులలో, 17 మందిని ఛాన్సలర్, ఆరుగురిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. 17 నామినేటెడ్ సీట్లలో ఇద్దరు హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, నలుగురు ప్రతిభావంతులైన విద్యార్థులు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు, సాంస్కతిక సంస్థలు, మీడియాకు చెందినవారు ఉన్నారు. సాధారణంగా, నామినేషన్ ప్రతిపాదనలను విశ్వవి ద్యాలయంపం పుతుంది. అలా వచ్చిన జాబితాను ఛాన్సలర్ ఆమోదిస్తారు. ప్రత్యేకించి ఈ విషయంలో యూనివర్సిటీలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులనే వర్శిటీ అధికారులు ప్రతిపాదించడం జరిగింది.అయితే, ఈ కేసులో ఛాన్సలంౕగా, అన్ని సంప్రదాయాలు, ప్రజాస్వామిక నిబంధనలను గవర్నరు తుంగలో తొక్కారు. యూనివర్శిటీ ప్రతిపాదించిన పేర్లను తిరస్కరిస్తూ, ఇద్దరు మినహా అన్ని సెనేట్ సీట్లను సంఘ్న పరివార్‌కు చెందిన వ్యక్తులతో నింపేశారు. గవర్నర్ నామినేట్ చేసిన వారిలో ఆరెస్సెస్ అధ్యాపక పరిషత్ ఆఫీస్ బేరర్లు అయిన ఉపాధ్యాయులు ఉన్నారు. పాత్రికేయులు, క్రీడలు, న్యాయవాదులు, సాంస్కతిక వ్యవహారాల కేటగిరీలలో కూడా ఆరెస్సెస్, బిజెపికి చెందిన పురుషులు, మహిళలను నియమించారు. మరీ దారుణమైన విషయమేమిటంటే హ్యుమానిటీస్, సైన్స్, ఆర్ట్స్, స్పోర్ట్స్ విభాగాల్లో మెరిట్ ప్రాతిపదికన యూనివర్సిటీ ఎంపిక చేసి పంపిన నలుగురు విద్యార్థుల స్థానంలో ఆరెస్సెస్ అనుబంధ విద్యార్థి విభాగమైన ఎబివిపికి చెందిన నలుగురు విద్యార్థులను గవర్నరు నామినేట్ చేయడం.కాలికట్ యూనివర్శిటీ సెనేట్‌కు కూడా అదే పద్ధతిలో నామినేట్ చేశారు. ఇక్కడ కూడా ఆరెస్సెస్, బిజెపికి చెందిన వారే నామినేట్ అయ్యారు.కేరళలోని ఉన్నత విద్యాసంస్థలను కాషాయీకరించేందుకు గవర్నరు ఈ విధంగా బరితెగించడాన్ని.

## వివాదాలకు దూరంగా ఉండండి మంత్రులకు రేవంత్ స్వీట్ వార్నింగ్



హైదరాబాద్, డిసెంబర్ 28,ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ఇచ్చిన 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన నాయకులకు దక్కని అవకాశం రేవంత్ రెడ్డికి దక్కింది. తెలంగాణ రాష్ట్ర ద్వితీయ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రభుత్వాన్ని విజయవంతంగా నడుపుతున్నారు. 10 సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉండటం అంటే మామూలు విషయం కాదు. కార్యకర్తల్లో కట్టలు తెంచుకునే ఆగ్రహం ఉంటుంది. పైగా 10 సంవత్సరాలపాటు అధికారాన్ని చెలాయించిన భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ పార్టీని చాలా వరకు ఇబ్బంది పెట్టింది. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను తన వైపు లాక్కుంది. ఎమ్మెల్సీలను కూడా వదిలిపెట్టలేదు. ఒకానొక దశలో కాంగ్రెస్ పార్టీకి ఉప ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కకుండా చేసింది.. ఇన్ని పరిణామాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో అధికారాన్ని మరింత పరిపుష్టం చేసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భిన్నమైన అడుగులు వేస్తున్నారు. అంతేకాదు తన అనుచర మంత్రులకు చాలా విస్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇటీవల జరిగిన కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో రేవంత్ రెడ్డి చాలా ఆగ్రహంగా మాట్లాడారు. సహచర మంత్రులు ఎవర్ని కూడా ఎటువంటి వివాదాల్లో తల దూర్చకూడదని ఆదేశాలు జారీ చేశారు. భూ వివాదాలు ఉంటే వాటిని కోర్టు పరిధి దాకా తీసుకురావాలని.. ఒకవేళ అక్కడ కూడా పరిష్కారం కాకపోతే తదుపరిగా ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించాలని సూచించారు. అంతేతప్ప భారత రాష్ట్ర సమితి నాయకుల మాదిరిగా అన్ని వివాదాలలో తల దూర్చితే మాత్రం ప్రభుత్వం ఇబ్బంది పడుతుందని.. భారత రాష్ట్ర సమితికి ఇచ్చిన సమయం కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇవ్వరని గుర్తు చేశారు. ఎంతో కష్టపడితే అధికారంలోకి వచ్చామని.. ఇలాంటప్పుడు ఉన్న అధికారాన్ని పోగొట్టుకునే విధంగా వ్యవహరించొద్దని సహచర మంత్రులకు సూచించారు.. ఇదే సమయంలో తమ మాట వినని ఐఏఎస్ అధికారులను రెండవ మాటకు తావు లేకుండా రేవంత్ రెడ్డి ట్రాన్స్ఫర్ చేశారు. మొన్నటిదాకా రంగారెడ్డి కలెక్టర్ గా పనిచేసిన భారతి హోలికిరి అకస్మాత్తుగా బదిలీ అవ్వడం వెనుక ఉద్దేశం కూడా అదే అని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక వేరే కాకుండా కొంతమంది ఉన్నతాధికారులపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని.. ప్రభుత్వ ఆదేశాలను పెడచెవిన పడితే బదిలీపై వెళ్లిపోవచ్చని స్పష్టం చేశారు. ఈ సంకేతాలు పార్టీపై బలంగానే పనిచేస్తున్నట్టు కనిపిస్తోంది.. అందుకే ఇప్పటివరకు మంత్రులు ఎవరు కూడా ఎటువంటి హామీలు ఇవ్వడం లేదు. ఎవరైనా సొంత పనుల కోసం తమ వద్దకు వస్తే నిర్మొహమాటంగా చేయలేమని చెబుతున్నారు. అంతేకాదు వ్యక్తిగత కార్యదర్శుల నియామకంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఒకరిద్దరూ తప్ప మిగతా మంత్రులు అందరు కూడా వ్యక్తిగత కార్యదర్శులను నియమించుకోలేదంటే సీఎం ఓ ప్రభావం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. వివాదాస్పద నిర్ణయాల జోలికి పోకుంటే వచ్చే పదిహేను సంవత్సరాలు అధికారం మనదే అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన నేపథ్యంలో మంత్రులు చాలా జాగ్రత్తగా మసులుకుంటున్నారు. ప్రస్తుతానికైతే 6 గ్యారంటీల అమలు మీదనే పూర్తిగా దృష్టి సారిస్తున్నారు. ఇక కొంతమంది మంత్రులైతే మీడియాని కూడా దగ్గరికి రానివ్వడం లేదు. కనీసం ఏం జరుగుతుందో కూడా పొక్కనివ్వడం లేదు. సో ఈ పరిణామాలను బట్టి పాలనపై రేవంత్ రెడ్డి పట్టు సాధించారని.. ఆయన పరిపాలన విధానం చూస్తుంటే రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తున్నారని మాజీ బ్యూరోక్రాట్లు వ్యాఖ్యానిస్తున్నారు.

## కరెంట్ బిల్లు కట్టలా... వద్దా...



హైదరాబాద్, డిసెంబర్ 28,ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు పదే పదే ఇప్పటికీ అందరి చెవుల్లో మారుమోగుతున్నాయి. అందులో విద్యుత్తు బిల్లులు ఒకటి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు వందల యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తును అంద చేస్తామని కాంగ్రెస్ ప్రక టించింది. ఎన్నికల ప్రచార సభల్లో రేవంత్ రెడ్డి అయితే ఒకడుగు ముందుకేసి వచ్చే నెల ఎవరూ విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సిన పనిలేదని ఖరాఖండీగా చెప్పేశారు. గృహజ్యోతి పథకం కింద రెండు వందల యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తును ఇస్తామని ప్రకటించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వైపు పేదలు, మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ హామీని ఎప్పుడు అమలు చేస్తారన్న దానిపై ప్రజల్లో ఇంకా సందిగ్దత నెలకొంది. రేవంత్ రెడ్డి చెప్పినట్లు ఈ నెల విద్యుత్తు బిల్లులు చెల్లించాలా? వద్దా? అన్న సందేహంలో ప్రజలున్నారు. స్వయాగా రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పినందున తాము ఈ నెల విద్యుత్తు బిల్లును చెల్లించబోమని పలువురు తెగేసి చెబుతున్నారు. ప్రతి నెల మొదటి వారంలో విద్యుత్తు బిల్లులు వస్తాయి. దానిని చెల్లించడానికి నెలాఖరు వరకూ గడువు ఉంటుంది. అంటే విద్యుత్తు బిల్లులు రావడానికి కేవలం పది నుంచి పదిహేను రోజులు మాత్రమే సమయం ఉంది. రెండు వందల యూనిట్ల లోపు విద్యుత్తును వినియోగించిన వారు బిల్లుల చెల్లింపుపై నేటికి ఇంకా ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఎవరికి ఇస్తారు? అందుకు అర్హులైన లబ్దిదారులు ఎవరు? అన్న దానిపై ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి ప్రకటన వెలువడలేదు. తెల్లరేషన్ కార్డు దారులకే ఈ ఉచిత విద్యుత్తును ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. తెల్ల రేషన్ కార్డులు మరిన్ని ఇస్తామని కూడా రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రకటించారు. మరి ఇప్పుడు ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోతే రెండు వందల యూనిట్లు వినియోగించిన వారు ఎవరూ విద్యుత్తు బిల్లులు కట్టేందుకు ముందుకు రారు. అందులోనూ చలికాలం కావడంతో సహజంగానే విద్యుత్తు వినియోగం తక్కువగా ఉంటుంది. అందుకే రెండు వందల యూనిట్లు లోపు వినియోగించే వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలోనే దీనిపై స్పష్టత ఇస్తేనే బిల్లులు చెల్లించే అవకాశముంది.

## ఆరుగ్యారంటీ పథకాల అమలు కోసం దరఖాస్తుల స్వీకరణ

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : ఆరుగ్యారంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులను అధికార యంత్రం స్వీకరించింది. ఈ సందర్భంగా తాండూరుశాసనసభ్యులు మనోహర్ రెడ్డి దరఖాస్తులను స్వీకరించి ప్రజా పాలన కార్యక్రమాన్ని తాండూర్ నియోజకవర్గంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండూరు పట్టణంలో జరిగిన ప్రజాపన్న కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 5 గ్యాలరీలకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల నెరవేరుస్తుందని ఇంగ్లీష్ కీబోర్డ్ ఎమ్మెల్య అన్నారు. ఇంటిని నిర్మాణం చేయుటకు రైతులకు రైతు బందు పథకాలు ఇవ్వడానికి అదేవిధంగా వివిధ పథకాలు అమలు చేయడానికి ఈ ప్రజాపాలనలో వినతి కార్యక్రమంలో స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్ ,త్నా డూర్ టౌన్ నాయకులు అబిబ్ లాల, పటోలనరిసిములు తదితరులు పాల్గొన్నారు అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు.

## లోకసభ ఎన్నికలు... బీఆర్ఎస్ ప్లాన్ ఏంటీ...?




హైదరాబాద్, డిసెంబర్ 28,ప్రజా పాలన ప్రతినిధి: ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలు వద్ద నుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనే ఓట్లేయలేదు. ఇక ప్రధాని ఎవరు అన్న ప్రాతిపదికగా జరిగే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు ఎందుకు ఓట్లేస్తారు " అని బీజేపీ నేత బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది రాజకీయ విమర్శ కాదు. నిజంగానే వచ్చే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్. రాష్ట్ర స్థాయిలోనే బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించలేదు. మరి జాతీయ స్థాయిలో ప్రభుత్వాన్ని నిర్ణయించే ఎంపీ సీట్లలోఎందుకు ప్రజలు ఓట్లేస్తారు ? వారికి బీఆర్ఎస్ పార్టీ ఏం చెప్పి కన్విన్స్ చేస్తుందన్నది ఇప్పుడు అత్యంత కీలకమైన విషయంగా మారింది. భారత రాష్ట్ర సమితికి ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు సవాల్ గా మారాయి. ఓ సారి ఓడిపోయిన వెంటనే ఎన్నికలు ఎదుర్కోవడం ఏ పార్టీకి అయినా చిన్న విషయం కాదు. మళ్లీ పరాజయం ఎదురైతే కోలుకోవడం కష్టం. బీఆర్ఎస్ లాంటి ప్రాంతీయ పార్టీకి దాదాపుగా అసాధ్యం. అలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి ఇప్పుడు కేసీఆర్, కేటీఆర్ సిద్ధమయ్యారు. తెలంగాణలో 2014లో జమిలీ ఎన్నికలు జరిగా యి. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకే సారి జరిగాయి. 2018లో కేసీఆర్ ఆరు నెలలు ముందస్తుగా ఎన్నికలకు వెళ్లారు. అప్పుడు ఆయన ఆలోచన వేరే విధంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు జమిలీగా జరిగితే జాతీయ అంశాల ప్రాతిపదికగా ఓటింగ్ జరుగుతుందని.. అదే జరిగితే తన కు నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో ఆయన ముందస్తుకు వెళ్లారు. మంచి ఫలితం సాధించారు. రెండో సారి గెలిచిన ఊపులో పార్లమెంట్ ఎన్నికల్లోనూ స్వీప్ చేయవచ్చని అనుకున్నారు. సారు కారు పదహారు నినాదంతో ఎన్నికలకు వెళ్లారు. కానీ ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ఓటు వేసేందుకు ఆసక్తి చూపించలేదు. నాలుగు సీట్లు బీజేపీకి, మూడు సీట్లు కాంగ్రెస్ కు ఇచ్చారు. ఒక సీటు మజ్లిస్ ఖాతాలో ఎలాగూ పడుతుంది. అంటే.. బీఆర్ఎస్ నెంబర్ 9 దగ్గరే ఆగిపోయింది. ఇప్పుడు మరోసారి లోక్ సభ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. కానీ ఈ సారి అధికారంలో లేదు. ఘోర పరాజయాన్ని ఎదుర్కొని.. ప్రతిపక్ష పార్టీగా ఎన్నికలకు వెళ్తుంది. ఓ వైపు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు దూకుడుగా వెళ్తున్న కాంగ్రెస్.. మోదీ మానియా ఇంకా ఉందని హడావుడి చేస్తున్న బీజేపీలను తట్టుకోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా అంగీకరించారు. చేవెళ్లే నియోజక వర్గంపై పార్టీ నేతలతో సమావే శమైనప్పుడు.. రెండు జాతీయ పార్టీలను ఎదుర్కోవడం తేలిక కాదని.. కానీ మనకు అసెంబ్లీ ఎన్నికల్లో చేవె?ళ్ల పరిధిలో లక్ష ఓట్లకుపైగా మెజార్టీ వచ్చినందున..దాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కానీ అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ వేరు.. లోక్ సభ ఎన్నికల ఓటింగ్ వేరని కేటీఆర్ కు తెలియనిదేమీ కాదు. పార్లమెంట్ ఎన్నికలు ప్రత్యేకంగా జరుగుతున్నందున ఇప్పుడు ఓటింగ్ ప్రయారిటీ ఖచ్చితంగా జాతీయ అంశాలపై ఆధారపడి ఉంటుంది. దేశానికి ప్రధానమంత్రి ఎవరు కావాలన్న టాపిక్ మీద ప్రజలు ఓట్లేస్తారు. మోదీ మూడో సారి ప్రధానిగా కొనసాగాలా లేకపోతే రాహుల్ గాంధీకి చాన్సివ్వాలా అన్న చాయిస్ పరంగా ఓటింగ్ జరుగుతుంది. మరీ ఈ చాయిస్ లో బీఆర్ఎస్ ప్రస్తావన రావడానికి అవకాశం లేదు. మరి ఓటింగ్ ఎలా వస్తుంది. హార్డ్ కోర్ బీఆర్ఎస్ ఓటర్లు అయితే ఓట్లు వేస్తారు. కానీ వారితో డిపాజిట్లు అయినా వస్తాయన్న గ్యారంటీ ఉండదు. ఇప్పుడు బీఆర్ఎస్ ముందు ఉన్న ఒకే ఒక్క ఆప్షన్ పార్లమెంట్ లో కొట్లాడి తెలంగాణకు న్యాయం చేయాలంటే బీఆర్ఎస్ పార్టీ ఎంపీలను గెలిపించాలని ప్రజల్ని కన్విన్స్ చేయడం. బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు లేకపోతే తెలంగాణకు ఢిల్లీలో వాయిస్ ఉండదని నమ్మించేలా చెప్పగలగడం. కానీ ఇక్కడా బీఆర్ఎస్ పార్టీ చేసిన వ్యూహాత్మక తప్పిదాలు అడ్డం వస్తున్నాయి. బీఆర్ఎస్ అని జాతీయ పార్టీగా మార్చి... తెలంగాణ కోసమే కొట్లాడు తామని.. తమను గెలిపించాలని కోరడం.. కాస్త అతిశయోక్తిగా ఉంటుంది. ప్రజలు నమ్మాలంటే చాలా కష్టపడాల్సిఉంది. తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని జాతీయ పార్టీల చేతుల్లోకి తెలంగాణ వెళ్తే ఆగమవుతుందని ఎంతగా చెప్పినా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు పట్టించుకోలేదు. ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లో పట్టించుకుంటారన్న గ్యారంటీ లేదు. అందుకే బీఆర్ఎస్ ఆందోళన చెందుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో డబుల్ డిజిట్ పార్లమెంట్ సీట్లు సాధించకపోతే.. రెండు జాతీయ పార్టీలు మీదపడిపోతాయి. బీఆర్ఎస్ ను బలహీనం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాయి. అందుకే బీఆర్ఎస్ కు ఇప్పుడు లోక్ సభ ఎన్నికలు అత్యంత విషమ పరీక్ష. గెలవక పోతే.. పార్టీని కాపాడుకోవ డం చాలా కష్టమవుతుంది. అం దుకే ఈ పార్లమెంట్ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి కఠినమైన సవాల్ లాంటివని అనుకోవచ్చు.

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా
ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

# గాజాలో మానవీయ సంక్షోభం

- ఆకలి రక్కసి కోరల్లో 5 లక్షల మంది పాలస్తీనీయులు

**గాజా:** గాజాలో అయిదు లక్షల మంది కంటే ఎక్కువ మంది అంటే జనాభాలో నాలుగింట ఒక వంతు మంది ఆకలితో అలమటిస్తున్నారు. అక్టోబర్ 7 నుంచి గాజాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న బాంబు దాడులు, ముట్టడి అక్కడ మానవతా సంక్షోభాన్ని ఎత్తి చూపుతోంది. పాలస్తీనియన్ల మరణాల సంఖ్య ఇప్పుడు 20,000కి చేరుకుందని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నివేదికలోని గణాంకాల ప్రకారం, ఇటీవలి సంవత్సరాలలో ఆఫ్ఘనిస్తాన్, యెమెన్‌లలోని క్షామం కన్నా ఇది తీవ్రమైనది. కరువు ప్రమాదం "ప్రతిరోజూ పెరుగుతోంది" అని నివేదిక హెచ్చరించింది, గాజాలోకి తగినంత సహాయం అందకపోవడంతో ఆకలి రక్కసి కోరలు చాస్తోంది. ఇది మరింత దిగజారే ప్రమాదముందని ఐరాస ప్రపంచ ఆహార కార్యక్రమం ప్రధాన ఆర్థికవేత్త ఆరిఫ్ హుస్సేన్ హెచ్చరించారు. "గాజాలో ఇంత దారుణమైన మానవీయ సంక్షోభాన్ని ఇదివరకెన్నడూ చూడలేదని ఆయన అన్నారు.

యుద్ధం కారణంగా గూడు చెదిరిన పక్షుల్లా వలస బాట పట్టిన అయా బర్బఖ్, తాను ప్రతిరోజూ ఆహారం కోసం వస్తానని చెప్పింది.ఇతరుల మాదిరిగానే మమ్మల్ని బతకనివ్వండి. రోజూ చనిపోతున్న మనుషులను చూస్తుంటాం, వాళ్లలాగే చనిపోవాలని అనుకుంటాం. మమ్మల్ని అవమానించారు అని ఆమె అన్నారు.



దక్షిణ గాజా పట్టణంలోని రఫాలోని సూప్ కిచెన్ వద్ద గురువారం వందలాది మంది ప్రజలు కప్పులు కుండలు పట్టుకుని సూప్ కోసం ఎగబడుతున్న దృశ్యం.

వంటగదిని నిర్వహించే ఓ స్వచ్ఛంద సంస్థకు చెందిన మహమూద్ అల్-కిషావి మాట్లాడుతూ, వంట చేయడానికి ఇంధనం లేదని, కాబట్టి వారు కలపను కాల్చడానికి చుట్టుపక్కల వెతకవలసి ఉంటుందని చెప్పారు. పెద్ద సంఖ్యలో కుటుంబాలు ఉన్నాయి మరియు వారికి తగినంత ఆహారం మా వద్ద లేదు అని కిషావి వాపోయారు.

ఇజ్రాయెల్‌కు మిగిలి ఉన్న కొద్దిమంది మిత్రదేశాలలో ఒకటైన అమెరికా కాల్పుల విరమణపై పట్టుబట్టడంలో విఫలమైందని గాజాలో ఆకలి తీవ్రతపై గురువారం నాటి నివేదిక నొక్కి చెప్పింది. గాజాకు సహాయం అందించేందుకు సంబంధించిన ఐరాస భద్రతా మండలి ఇటీవల ఆమోదించిన తీర్మానం చాలా బలహీనంగా ఉందని వారు నిట్టూర్చారు. అయితే, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంతర్జాతీయ మద్దతు ఉన్నా లేకున్నా హమాస్‌ను నాశనం చేసే వరకు తమ దాడిని కొనసాగిస్తామని హూంకరిస్తున్నారు.

## కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలకు తూట్లు



కుత్బుల్లాపూర్ ( ప్రజా పాలన). కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో ఐదు గ్యారంటీల పథకాలను ప్రారంభించిన మాజీ డిసిసి అధ్యక్షులు కేం ప్రతాప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ అధికారులు బాధ్యతరహితంగా వ్యవహరిస్తున్నారు పూర్తిగా ప్రక్షాళన చేయాలి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప సంకల్పంతో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు, కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డిప్యూటీ కమిషనర్, గాజులరామారం సర్కిల్ 26 డిప్యూటీ కమిషనర్ మరియు ఆర్పీల నిర్లక్ష్యం వల్ల, అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా వారికి దూరం చేస్తున్నా రన్నారు, శాసనసభ ఎన్నికలు జరిగి నెల రోజులు గడుస్తుంది, మన రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటాన్ని డిప్యూటీ కమిషనర్ ఆఫీస్ లో పెట్టలేదు, ఇందులో ఉన్న ఆంతర్యం ఏమిటన్నారు, స్థానిక శాసనసభ్యునికి తొత్తులుగా మారి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కేపీ విశాల్ గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# లక్నవరంలో సైకిల్ జర్నీ...

వరంగల్, డిసెంబర్ 28,ప్రజాపాలన ప్రతినిధి: దట్టమైన అటవీ ప్రాంతం... చుట్టూ కొండలు మధ్యలో లక్నవరం సరస్సు. టూరిస్ట్ స్పాట్ గా కొనసాగుతున్న ఆ అందాలను ఆస్వాదించాలంటే లక్నవరం వెళ్లాల్సిందే. కాకతీయులు సాగునీటి కోసం నిర్మించిన సరస్సు నేడు తెలంగాణలో ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటిగా నిలిచింది. 1312వ సంవత్సరంలో ఓరుగల్లు రాజధానిని పరిపాలించిన కాకతీయరాజు రెండో ప్రతాపరుద్రుడు లక్నవరం తవ్వించాడు. నాటి నుంచి నేటి వరకు లక్నవరం సరస్సు రైతులపాలిట వర్రపదాయినిగా ఉంటోంది. ములుగు జిల్లాలో ఉన్న లక్నవరం సరస్సు వరంగల్ నగరం నుంచి 70 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. జిల్లాలోని గోవిందరావుపేట మండలం లోని బుస్సాపూర్ గ్రామం దగ్గరలో ఉంది.కాకతీయుల కాలంలో సాగు నీరు కోసం లక్నవరం సరస్సును నిర్మించారు. దాదాపు పదివేల ఎకరాల విస్తీర్ణంలో ఉండే ఈ సరస్సులో పదమూడు ఐలాండ్స్ ఉన్నాయి. టూరిస్ట్‌లు ఈ లక్నవరం అందాలను ఎంజాయ్ చెయ్యడానికి చుట్టూ కొండలు మధ్యలో ఉన్న లక్నవరం సరస్సుపై పొడవైన రెండు వ్రేలాడే వంతెనలు, సరస్సులో బోటు షికారు. స్పీడ్ బోట్ తోపాటు సైక్లింగ్ బోటుతో పర్యాటకులు ప్రకృతి అందాలను చుట్టేసి రావచ్చు. ఫ్యామిలీతో, ఫ్రెండ్స్ తో ప్రకృతి ఒడిలో గడపడానికి సరస్సు మధ్యలో అందమైన కాటేజీలు, ఘుమఘుమలు పంచే రెస్టారెంట్, ఇవన్నీ కలగలిపి సాయంత్రం కాగానే క్యాంప్ ఫైర్ కార్యక్రమం నిర్వహిస్తారు. యూత్ కోసం అడ్వెంచర్ గేమ్స్ ను అందుబాటులో తీసుకువచ్చింది పర్యాటక శాఖ. ఇవి లక్నవరం సరస్సు సొంత కాటేజీలను హరిత కాకతీయ ద్వారా ఆన్ లైన్ లో బుక్ చేసుకోవాలి.లక్నవరం అందాలను చూడడానికి రోడ్డు మార్గంలో వెళ్లాలి. వరంగల్ నగరం నుంచి 70 కిలోమీటర్ల దూరంలో లక్నవరం సరస్సు ఉంటుంది. వరంగల్ నుంచి బయల్దేరి ములుగు, బుస్సా పూర్ మీదుగా లక్నవరం చేరుకుంటాము. హైదరాబాద్ నగరం నుంచి వరంగల్ నగరం మీదుగా లక్నవరం చేరుకోవడానికి సుమారు 230 కిలోమీటర్లు వస్తుంది. లక్నవరం అందాలను చూడడానికి తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకులు రైలు మార్గం ద్వారా వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లకు చేరుకొని అక్కడి నుంచి లక్నవరం చేరుకోవచ్చు.పర్యాటకులు లక్నవరం వెళ్లే ముందు... లేదంటే లక్నవరం పర్యటన ఊహించుకొని తిరుగు ప్రయాణంలో వరంగల్ నగరంలోని కాకతీయుల రాజధాని వరంగల్ కోట, భద్రకాళి టెంపుల్, వేయి స్తంభాల దేవాలయం ను వీక్షించవచ్చు. ఇవన్నీ 5 నుంచి 10 కిలోమీటర్ల మధ్యలో ఉంటాయి.

# న్యూ ఇయర్ ఆంక్షలు..ఇవే




హైదరాబాద్, డిసెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి: నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు... ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశారు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గదర్శకాలను వాహనదారులు, ప్రజలు పాటించాలని కోరారు.నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డుపై డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు విమానాశ్రయం వైపు వెళ్లే వాహనాలకు తప్ప ఇతర వాహనాలకు అనుమతి లేదు. KVWF ఎక్స్ ప్రెస్ వే రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు విమానాశ్రయం వైపు వెళ్లే వాహనాలకు తప్ప ఇతర వాహనాలకు అనుమతి లేదు. శిల్ప లే అవుట్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, బయో డైవర్సిటీ ఫ్లైఓవర్, షేక్ పేట్ ఫ్లైఓవర్, మైండ్ స్పేస్ ఫ్లైఓవర్, దుర్గంచెరువు ఫ్లైఓవర్,సైబర్ టవర్ ఫ్లైఓవర్, బాబు జగ్జీవన్ ఫ్లైఓవర్ లు రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు మూసివేస్తారు.క్యాబ్ డ్రైవర్లకు పోలీసుల సూచనలుక్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ట్యాక్సీ డ్రైవర్ లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి. అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలి.ప్రజలతో అనుచితంగా ప్రవర్తించకూడదు లేదా అదనపు చార్జీలు వసూలు చేయకూడదు.ఎట్టి పరిస్థితుల్లోనూ క్యాబ్ డ్రైవర్లు రైడ్ ను క్యాన్సిల్ చేయకూడదు. అది మోటార్ వెహికల్ చట్టం-1988 సెక్షన్ 178 చట్టం ప్రకారం నిబంధనలను ఉల్లంఘించిన వారికి రూ.500 జరిమానా విధిస్తారు.బార్, పబ్ లకు పోలీస్ సూచనలుఏదైనా బార్, పబ్, క్లబ్ లలో మద్యం సేవించిన కస్టమర్లను వాహనాలను నడపటానికి అనుమతిస్తే నేరాన్ని ప్రోత్సహించినందుకు చర్యలు తీసుకుంటారు.తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే దుష్పరిణామాలపై కస్టమర్లకు సంబంధిత పబ్, క్లబ్, బార్ లు అవగాహన కల్పించడంతో పాటు మద్యం సేవించిన వారి ప్రయాణం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి.వాహనదారులకు పోలీస్ సూచనలుఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంప్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేని ప్రయాణం వంటి ప్రమాదకర ఉల్లంఘనలు చేసే వారిని గుర్తించేందుకు ప్రత్యేక కెమెరాలను ఏర్పాటుసైబరాబాద్ పరిధిలోని అన్నీ రహదారులపై రాత్రి 8 గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ పై విస్తృత తనిఖీల నిర్వహణవాహనదారులు సరైన పత్రాలు సమర్పించని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించడంతో పాటు పత్రాలను చూపించడం వాహన డ్రైవర్లు విధి. ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు.పబ్లిక్ రోడ్డుపై డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా, బాధ్యతగా వాహనాలు నడపాలి

# కార్ల కహానీపై చర్చ- రచ్చ




హైదరాబాద్, డిసెంబర్ 28,ప్రజాపాలన ప్రతినిధి: సాధారణంగా ముఖ్యమంత్రి కాన్వాయ్ పకడ్బందీగా ఉంటుంది. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అత్యంత అధునాతనమైన బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను సమకూర్చుతారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కాన్వాయ్ లో 22 వాహనాలు ఉండేవి.అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది. అదే అధికారం కోల్పోతే గతంలో చేసినవన్నీ తిరగబడతాయి. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ నుంచి గతంలో అధికా రంలో ఉన్న గులాబీ రాష్ట్ర సమితికి ఇటువంటి పద ఘట్టనలే ఎదురవు తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్ మీద.. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఎంత మేరకు బొక్క పడింది అనేది కాంగ్రెస్ పార్టీ లెక్కలతో సహా వివరించింది. ఏకంగా శ్వేత పత్రాలను విడుదల చేసింది. దీనికి కౌంటర్ గా భారత రాష్ట్ర సమితి శ్వేత పత్రాలు విడుదల చేసింది. ఈ సంగతి అటు ఉంచితే బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయం వేదికగా కెసిఆర్ కార్ల కహాని చెప్పాడు. దీంతో ఒక్కసారిగా అటు మీడియా లోనూ.. ఇటు ప్రజల్లోనూ చర్చ మొదలైంది. సాధారణంగా ముఖ్యమంత్రి కాన్వాయ్ పకడ్బందీగా ఉంటుంది. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అత్యంత అధునాతనమైన బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను సమకూర్చుతారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కాన్వాయ్ లో 22 వాహనాలు ఉండేవి. అవి కూడా అత్యంత అధునాతనమైన బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు. అయితే ఇందులో కొన్ని వాహనాలను భారత రాష్ట్ర సమితిలోని కొంత మంది నాయకులు వాడే వారు. ముఖ్యమంత్రి బాధ్యత దృష్ట్యా వాహనాలను ఎప్పటికప్పుడు ఆధునికరిస్తారు. అయితే ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలోని ల్యాండ్ క్రూయిజ్ షోరూం కు భారీ ఆర్డర్ ఇచ్చింది. 22 వాహనాలు కావాలని, వాటికి బుల్లెట్ ప్రూఫ్ సౌకర్యం ఉండాలని చెప్పింది. ఈ ఆదేశాల వెనుక కేసీఆర్ ఉన్నారనేది బహిరంగ రహస్యం. మూడోసారి కూడా తనే అధికారంలోకి వస్తానని భావించిన కేసీఆర్.. తన వాహన శ్రేణి అత్యంత ఆధునికంగా ఉండాలని ఈ ఆర్డర్ అధికారుల ద్వారా ఇప్పించినట్టు సమాచారం. అయితే ఒక్కొక్క వాహనానికి మూడు కోట్లు చొప్పున 66 కోట్లు ప్రభుత్వం ఆ కంపెనీకి చెల్లించింది. అధికారంలోకి రాగానే విజయవాడ నుంచి ఆ వాహనశ్రేణి తెలంగాణకు రప్పించి దానిని వినియోగించాలని కెసిఆర్ అనుకున్నారు. అయితే తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలచింది.అధికారంలోకి రావాలి, హ్యాట్రిక్ కొట్టాలి అనుకున్న కేసీఆర్ కలలు నెరవేరలేదు. అయితే కేసీఆర్ కుటుంబ దోపిడీ గురించి వివరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. పనిలో పనిగా ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆర్డర్ ఇచ్చిన ల్యాండ్ క్రూయిజ్ స్టోరీ విలేకరులకు వివరించారు. తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత గతంలో కేసీఆర్ వినియోగించిన వాహన శ్రేణినే ఉపయోగించాలని అధికారులకు సూచించారు అన్నారు. చిన్న చిన్న మరమ్మతులు ఉంటే చేసి వాటినే వాడాలని అధికారులకు చెప్పాను అన్నారు. కానీ కొద్ది రోజులు గడిచిన తర్వాత ఒక అధికారి తన వద్దకు వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విజయవాడలో ఒక షోరూం లో కొనుగోలు చేసిన 22 వాహనాల గురించి తనకు చెప్పారన్నారు. తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పది రోజుల తర్వాత ఈ విషయం తెలిసిందని? వాహనాల విషయంలోనే ఇంత గోప్యత ఉంటే.. ఇక మిగతా వాటి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని రేవంత్ రెడ్డి అన్నారు. తమ నిర్వహిస్తున్న ప్రజావాణికి విశేషమైన స్పందన వస్తోందని.. కేటీఆర్, హరీష్ మాత్రం దానిని జీర్ణించుకోలేకపోతున్నారని రేవంత్ ఎద్దేవా చేశారు. తనకి రేవంత్ రెడ్డి చెప్పిన కేసీఆర్ కార్ల కహానీ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# జంగా రాఘవరెడ్డి సైలెంట్ ఎందుకో



వరంగల్, డిసెంబర్ 28,ప్రజా పాలన ప్రతినిధి: కాంగరెస్ పార్టీ నిర్వహించే ఏ కార్యక్రమంలోనూ కనిపించని జంగా రాఘవరెడ్డి.. అనుచరులతో కూడా అంటిముట్టనట్టే ఉంటున్నట్లు తెలిసింది. దీంతో జంగా ఏం చేయబోతున్నాడనే చర్చ నడుస్తోంది.కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డి 2018 ఎన్నికల్లో పాలకుర్తి నియోజక వర్గంలో పోటీ చేశారు. అక్కడ బీఆర్ ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్రావు చేతిలో ఓటమి పాలైన జంగా.. ఆ తరువాత వరంగల్ పశ్చిమ నియోజకవర్గ టికెట్ ఆశించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఏడాది ముందు నుంచే వరంగల్ వెస్ట్ లో కార్యక్రమాలు మొదలు పెట్టి, క్యాడర్ ను పెంచుకున్నారు.ఇదే తరుణంలో వరంగల్ వెస్ట్ టికెట్ ను నాయిని రాజేందర్ రెడ్డి కూడా ఆశించారు. దీంతోనే ఇద్దరి మధ్య కొంతకాలం పోటీ నడిచింది. ఒకరిపై ఒకరు పైచేయి సాధించాలనే ఉద్దేశంతో పోటాపోటీ కార్యక్రమాలు కూడా చేపట్టారు. ఎవరికివారు వరంగల్ వెస్ట్ టికెట్ నాదంటే నాదేనని చెప్పుకోగా.. చివరకు అది కాస్త మాటల యుద్ధానికి దారి తీసింది. డీసీసీ ప్రెసిడెంట్ హోదాలో ఉన్న నాయిని రాజేందర్ రెడ్డి చివరకు జంగాను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు కూడా ప్రకటనలు విడుదలు చేశారు. దీంతో ఇద్దరి మధ్య వైరం తారస్థాయికి చేరింది. కానీ అసెంబ్లీ ఎన్నికల టికెట్ కేటాయింపు సమయంలో అధిష్ఠానం నాయిని రాజేందర్ రెడ్డి వైపే మొగ్గుచూపింది. దాంతో జంగా రాఘవరెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యాడు.వరంగల్ వెస్ట్ టికెట్ దక్కకపోవడంతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో పాటు కాంగ్రెస్ నుంచి కూడా జంగా నామినేషన్ వేశారు. ఆ తరువాత బీఆర్ఎస్ వైపు కూడా మొగ్గుచూపుతున్నాడనే ప్రచారం జోరుగానే జరిగింది. చివరకు కాంగ్రెస్ అధిష్ఠానం కలగజేసుకుని, జంగాకు సర్దిచెప్పింది. ఆయన డిమాండ్ మేరకు హనుమకొండ డీసీసీ పదవి అప్పగిస్తానని హామీ ఇచ్చింది. దీంతో జంగా పోటీ నుంచి తప్పుకున్నారు. అనంతరం కాంగ్రెస్ తరఫున పోటీలో నిలిచిన నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఒకట్రెండు మీటింగుల్లో పాల్గొన్నారు.జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది. వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనే విజయం అందుకుంది. బీఆర్ఎస్ నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కు 57,318 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నాయిని రాజేందర్ రెడ్డి 72,649 ఓట్లు సాధించి హస్తం హవా చాటారు. దీంతో 15,331 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి విజయం సాధించారు. రాజేందర్ రెడ్డి, రాఘవరెడ్డి మధ్య ఇదివరకే వైరం నడవడం, ఆ తరువాత పార్టీలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో నిరాశకు గురైన జంగా.. కాంగ్రెస్ పార్టీ గెలిచిన తరువాత ఎక్కడా కనిపించడం లేదు. ఎన్నికల్లో ఓటమి చెందిన నేతలు కూడా అడపాదడపా కార్యక్రమాల్లో పాల్గొంటుండగా.. జంగా మాత్రం నేతలు, కార్యకర్తలతో కూడా టచ్ లో ఉండటం లేదని తెలిసింది. నాయిని రాజేందర్ రెడ్డితో జత కట్టలేకే జంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నాడనే ప్రచారం జరుగుతోంది.

